



రైతు వ్యతిరేక ప్రభుత్వాలను గద్దెదింపుతామని ప్రతిజ్ఞ చేస్తున్న కార్మిక, కర్షక నాయకులు

జిల్లా అగ్రస్థానానికి కృషి

- కరువు నివారణకు చర్యలు - త్వరలో క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ ప్రారంభం - కలెక్టర్ డాక్టర్ సృజన
- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు - ఉత్తమ శకటాలుగా విద్య, గృహ, వైద్య, ఆరోగ్యశాఖ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నింపేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. జిల్లాను సుసంపన్నంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్పి జి.కృష్ణ కాంత్, జెసి నారపురెడ్డి మౌర్య హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ సృజన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలోని ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూలీల వలసలను అరికట్టి, ఉపాధి పనులను కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ద్వారా చేపడుతున్న నిర్మాణాలను త్వరగా పూర్తిచేసేలా దృష్టి సారించామని తెలిపారు. సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ నిర్మాణాలు చేపట్టి, సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. 'ఫ్యామిలీ డాక్టర్' విధానం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. రూ.120 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌ను త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కరువు వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించామని వెల్లడించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్



జాతీయ జెండాను ఎగుర వేస్తున్న కలెక్టర్ సృజన



శకటాల ప్రదర్శనలో ప్రథమ బహుమతి గెలుచుకున్న సర్వశిక్ష అభియాన్ శకటం

సంక్షేమ పథకాలను వివరిస్తూ శకటాల ప్రదర్శన

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయా శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన చేపట్టారు. 11 ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొనగా ప్రథమ స్థానంలో విద్య, సమగ్ర శిక్ష అభియాన్, గృహ నిర్మాణ శాఖ ద్వితీయ స్థానం, వైద్య, ఆరోగ్య శకటాలు శకటాలు తృతీయ స్థానంలో నిలిచాయి. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్యేకంగా ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.

ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందజేత

జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. జెసి నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, పత్తికొండ ఆర్‌డిఒ నీలపు రామలక్ష్మిలు మొత్తం 38 మంది జిల్లా అధికారులు అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 597 మందికి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందజేశారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో

కర్నూలు క్రైమ్ : కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంచారు. డిఐజి కార్యాలయ మేనేజర్ వాసు దేవ్ పాల్గొన్నారు. ఎస్పి క్యాంపు కార్యాలయంలో ఎస్పీ జి.కృష్ణకాంత్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్పెషల్ బ్రాంచి సిఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాస రెడ్డి, ఆర్ఐ శివా రెడ్డి, స్పెషల్ బ్రాంచి ఎస్ఐలు మల్లికార్జున, చంద్రకాంత్, చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **కర్నూలు (కార్పొరేషన్)** నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో కమిషనర్ ఎ.భార్గవ్ తేజ జాతీయ నాయకులు గాంధీ, నెహ్రూ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. విశిష్ట సేవలు అందించిన నగర పాలక ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, ఎస్ఇ.వేణు గోపాల్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే కర్నూలు జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వెంకటరామం జాతీయ జెండాను ఎగుర వేశారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సన్మానించారు. డిప్యూటి చీఫ్ మెకానికల్ ఇంజినీరు రజియా సుల్తానా, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ రమణ, పర్సనల్ ఆఫీసర్ సుధాకర్ పాల్గొన్నారు. బిఎస్ఎన్ఎల్ జిఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ రమేష్ జాతీయ జెండాను ఎగుర వేశారు. జిల్లా తంతి తపాలా కార్యాలయంలో ఎఎస్‌పి ఫజుర్రహ్మాన్ జెండావిష్కరణ చేశారు. రోడ్లు, భవనాల శాఖ ఎస్‌సి కార్యాలయంలో ఎస్ఇ ఆర్.నాగరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. గ్రంథాలయ కార్యదర్శి కె.ప్రకాష్, ఉప గ్రంథ పాలకులు పెద్దక్క పాల్గొన్నారు. **కర్నూలు (అగ్రికల్చర్)** కెడిసిసి బ్యాంకు కార్యాలయంలో బ్యాంక్ ఛైర్మన్ ఎస్‌వి.విజయ మనోహరి జెండా ఆవిష్క రించారు. బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధి కారి వి.రామాంజనేయులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకుంటున్న జెసి మౌర్య, కమిషనర్ భార్గవ్ తేజ్, ఆర్‌డిఒ హరిప్రసాద్



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి



ఉత్తమ ప్రశంసాపత్రం అందుకుంటున్న జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి



గౌరవ వందనం స్వీకరిస్తున్న సెంథిల్ కుమార్

రైతు, కార్మిక వ్యతిరేకి
బిజెపిని గద్దె దింపాలి

- రాబోయే ఎన్నికల్లో మతతత్వ రాజకీయాలను భూస్థాపితం చేద్దాం
- వాహనాల ర్యాలీలో నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రైతులు కార్మికులు సమైక్యంగా మతతత్వ రాజకీయాలను చేసే మోడీ ప్రభుత్వాన్ని, రైతు వ్యతిరేక విధానాలను అవలంభించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను భూస్థాపితం చేద్దామని రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం అఖిలపక్ష రైతు సంఘాలు, కార్మిక సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు కర్నూలులో సుందరయ్య సర్కిల్ నుండి రైతులు ట్రాక్టర్లతో, కార్మిక సంఘాలు ఆటోలు, స్కూటర్లతో పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వానికి శవపేటిక తయారు చేసి ముందుబాగాన డప్పులతో ఊరేగించారు.

కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాకు ఏఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశులు, నాగేంద్రయ్య, జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.అంజిబాబు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి భాస్కర్, వెంకటస్వామి హాజరయ్యారు. ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున, రామచంద్రయ్య మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రైతాంగ కార్మిక సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందారన్నారు. దేశ సరిహద్దుల్లో సంవత్సరకాలం రైతాంగ పోరాటం చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలలో ప్రధానంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయలేదన్నారు. రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత చేయలేదని అన్నారు. పంటల బీమా సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయలేదని, గ్రామీణ రైతు రుణ విమోచన చట్టం అమలు చేయలేదని విమర్శించారు. రైతాంగ ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించకుండా అయోధ్య రామాలయంతో రాజకీయం చేస్తున్నారన్నారు. దేశంలో మెజార్టీ హిందువుల ఓట్ల కోసం మైనార్టీ, క్రిస్టియన్, ముస్లింలపైన దాడులు చేస్తూ, మెజారిటీ హిందువుల ఓట్లతో అధికారం చేజిక్కించుకోవడానికి దేశ లౌకిక తత్వానికి భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అశేష త్యాగాలు చేసి కార్మిక వర్గం సాధించుకున్న 44 చట్టాలు నాలుగు కోడ్‌లు గా మార్పు చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. దేశ సంపద అయిన ప్రభుత్వంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ఆదానీ, అంబానీలకు ప్రైవేటీకరణ పేరుతో అప్పచెపుతున్నారన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల 42 రోజుల సమ్మెను అణచివేయడానికి ఏస్మాప్రయోగం చేయడానికి సిద్ధపడ్డారని, కేంద్రంలో బిజెపి ,రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటలకు సిద్ధం కావాలన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్రయ్య, పంపన్న గౌడ్‌లు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీలు ఇచ్చి, రైతు ఆత్మహత్యలు రెట్టింపు అయ్యేలా చేశారని అన్నారు. ఎపి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ వందన సమర్పణ చేశారు. సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, పిడిఎస్‌యు నాయకులు భాస్కర్, వెంకటస్వామి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు కోటకొండ. సూరి, బొల్లిపల్లి మాజీ సర్పంచి జి.ఆంజనేయులు, ఓర్వకల్లు మధుసూదన్, రైతు స్వరాజ్య ఐక్యవేదిక నాయకులు పోతుల శేఖర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, నాయకులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్య

- నేడో, రేపో అధికారిక ప్రకటన
- ఎంపీ అభ్యర్థిగా గుమ్మనూరు నిరాకరణే కారణం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం ఇష్టం లేని మంత్రి గుమ్మనూరు జయరాం అజ్ఞాతంలోకి వెళ్లారు. వైసిపి అధిష్టానం ఎంత ప్రయత్నించినా అందు బాటులోకి రాకపోవడంతో ఆ ఎంపీ టికెట్‌ను కర్నూలు నగర మేయర్ బివై.రామయ్యకు ఖరారు చేసింది. ఎమ్మిగ నూరు ఎమ్మెల్యే టికెట్‌ను మాజీ ఎంపీ బుట్టా రేణుకకు ఖరారు చేసింది. అయితే ఈ సీట్ల కేటాయింపులకు సబంధించి నేడో, రేపో వైసిపి అధిష్టానం ఐదో జాబితాలో అధికారిక ప్రకటన చేయనుంది...



బివై.రామయ్య (ఫైల్)

కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఆలూరు ఎమ్మెల్యే, మంత్రి గుమ్మనూరు జయరాంకు వైసిపి అధిష్టానం ఊహించని షాకిచ్చింది. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైసిపి అధినేత జగన్ రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థుల మార్పు చేర్పులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మంత్రి గుమ్మనూరుకు ఆలూరు ఎమ్మెల్యే టికెట్‌కు బదులు కర్నూలు ఎంపీగా అవకాశం ఇచ్చింది. దీంతో పార్లమెంట్ స్థానంలో పోటీ చేసేందుకు ఇష్టం లేని మంత్రి కార్యకర్తలతో సమావేశమై బీ ఫారం ఇచ్చేంత వరకూ అవకాశం ఉందని, ఇంచార్జిగా నియమించినంత మాత్రానా టికెట్ ఇవ్వరని, అంతవరకూ సీటు కోసం పోరాడతానన్నా మంత్రి రాష్ట్రాన్ని వీడి అజ్ఞాతంలోకెళ్లారు. చిప్పగిరి జడ్పీటీసీ విరుపాక్షికి ఆలూరు టికెట్ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ఆయన కాంగ్రెస్‌లోకి వెళ్లే యోచనలో ఉన్నట్లు చర్చలు జోరందుకున్నాయి. ఒకవైపు ఆయన అందుబాటులోకి రాకపోవడం, మరోవైపు వైసిపి ఐదో జాబితాను సిద్ధం చేయాల్సి ఉండడంతో అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే ఎమ్మిగనూరు ఇంచార్జిగా ఉన్న మాచాని వెంకటేష్ ను మార్చి మాజీ ఎంపీ బుట్టా రేణుకకు సీటు ఖరారు చేసింది. శుక్రవారం వైసిపి అధిష్టానం కర్నూలు ఎంపీ సీటును కర్నూలు నగర మేయర్ బివై.రామయ్యకు ఖరారు చేసింది. వీరిద్దరికి సీట్ల కేటాయింపుపై వైసిపి అధిష్టానం నేడో, రేపు అధికారిక ప్రకటన చేయనుంది. ఈయన కర్నూలు నగర మేయర్ తో పాటు వైసిపి జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు.

గతంలో కర్నూలుపై మంగళగిరి ప్రభావం

2019 పాదయాత్ర సమయంలో జగన్ చేనేత వర్గానికి ఒక టికెట్ ఇస్తానని హామీచ్చారు. అందులో భాగంగా చివర్లో కర్నూలు ఎంపీ, మంగళగిరి ఎమ్మెల్యే స్థానాలు మిగలగా మంగళగిరిలో నారా లోకేష్‌ను ఢీకొట్టడం ఆళ్ల రామకృష్ణారెడ్డికే సాధ్యమని సర్వేలో తేలడంతో ఆ ప్రభావం కర్నూలు పార్లమెంటు స్థానంపై పడింది. ఆ స్థానంపై ఆశలు పెట్టుకున్న వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన రామయ్యను జగన్ పక్కన పెట్టారు. ఈ సారి కూడా మొదట ఈయనకు కాకుండా మంత్రి గుమ్మనూరు జయరాంకు ఎంపీ టికెట్ కేటాయించారు. కానీ మంత్రి ఎంపీ స్థానానికి పోటీ చేసేందుకు సుముఖత చూపలేదు.

రాజ్యాంగపు హక్కుల కోసం ఉద్యమం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అంతరాల దొంతరలతో ఉన్న పాలకవర్గాల విధానాలను వ్యతిరేకించడంతోపాటు అందరికీ కూడు గుడ్డ నీడ ఉపాధిని అందించే రాజ్యాంగపు హక్కులను దేశ ప్రజలందరికీ సమానంగా వర్తింప చేయాలంటూ ఉద్యమిద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు కోరారు. శుక్రవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని పాత బస్టాండ్‌లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కెవిపిఎస్ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఆంధ్రా గురుస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి. విజయమ్మ రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఎం డి ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌జి.కృష్ణ, డి.విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఎం. భాస్కర్ మాట్లాడారు. వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు అహోరాత్రులు శ్రమించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 10 దేశాల రాజ్యాంగాలలో ఉన్న, భారతదేశానికి వర్తించే ప్రధాన అంశాలను క్రోడీకరించి, భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న ప్రాంతాలుగా ఉన్న భారతదేశాన్ని ఒక్కటిగా ఉంచే ఘనమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారన్నారు. రాజ్యాంగం అమలై 74 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా.. రాజ్యాంగ ఫలాలను దేశ ప్రజలందరికీ అందించడంలో పాలకవర్గాలు నేటికీ ద్వంద వైఖరినే అవలంబిస్తున్నాయన్నారు. నేటికీ అంటరానితనం, అసమానతలు, నిరుద్యోగం, మహిళలపై హింస కొనసాగుతూనే ఉన్నాయన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భిన్నంగా ఉన్న పాలకవర్గాల విధానమే దీనికి కారణం అన్నారు. రాజ్యం - మతం వేరువేరుగా ఉండాలని స్పష్టంగా చెప్పబడినా, తమ ఓటు బ్యాంకు రాజకీయాలను పదిలం చేసుకోవడం కోసం మతాన్ని రాజ్యంతో కలిపి పరిపాలన కొనసాగుతోందన్నారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు యేసు రాజు, రోశయ్య, రాజు, నగర నాయకులు రామాంజనేయులు, జానీ, లక్ష్మన్న, జమ్మన్న, ప్రశాంత్, ప్రదీప్, ప్రేమ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జగనన్న కాలనీలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు మండలం చిన్నటేకురు, గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్ ఆర్ గ్రామీణ అరోగ్య కేంద్రం వైసిపి మండల కన్వీనర్ కెపి.ఈశ్వరయ్య ఆధ్వర్యంలో, బస్తిపాడులో ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్, రైతు భరోసా కేంద్రం, వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ ను, కె డి సి సి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. 230 మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఇంటి స్థలాలలో నిర్మాణాలు ప్రారంభించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు చేపడుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించి వైఎస్.జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని సూచించారు. కెవి రమణ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మొదటి విడతలో 270 మందికి, రెండవ విడతలో 230 మందికి పట్టాలు పంపిణీ చేసి ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న ప్రజల సమస్యను పరిష్కరించామని తెలిపారు. అందుకు సహకరించిన ఎమ్మెల్యే కాటసానికి, అధికారులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిడిఒ జివి రమణ మూర్తి, తహశీల్దార్ టివి రమేష్ బాబు, సర్పంచులు, బి.మద్దిలేటి, భూపాల్ రెడ్డి, బి.ఘణ మద్దిలేటి లక్ష్మన్న, మండల ఉపాధ్యక్షులు నాయకల్ చంద్రారెడ్డి ఎంపిటిసిలు, అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జి జి హెచ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

అధికారులకు ప్రశంస పత్రాలు అందజేత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూపరింటెండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురేశారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన డాక్టర్లకు , వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఆసుపత్రిలోని వైద్య అధ్యాపకులు డా.నాగేశ్వర్ రావ్, (సైకియాట్రిక్) డా.సుహాసిని, (పీడియాట్రిక్స్), డా.రామ్ బాలాజీ నాయక్ (న్యూరో సర్జరీ) ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డిఎంఇ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర రెడ్డి, సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డా హేమనలిని, ఆర్ఎంఓ వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డాక్టర్ శివబాల నగాంజన్, కిరణ్ కుమార్, ఆసుపత్రి ఎడి అనిల్ కుమార్ రెడ్డి, నర్సింగ్ సూపరిన్‌టెడెంట్ వెంకటతులసమ్మ, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




ప్రశంసా పత్రం అందజేస్తున్న వెంటకరంగారెడ్డి

జూనియర్ సివిల్ జడ్జిగా బి.జశ్వంతి యాదవ్

ప్రజాశక్తి-కర్నూలు లీగల్



కర్నూలు న్యాయవాదుల సంఘం సభ్యులు బింగి జశ్వంతి యాదవ్ ఎపి హైకోర్టు వెలువరించిన జెసిజె ఫలితాలలో విజయం సాధించారు. కర్నూలు న్యాయవాదుల సంఘం సభ్యులు మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది బింగి మురళీమోహన్ యాదవ్ ప్రథమ కుమార్తె బింగి జస్వంతి యాదవ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక అయిన జస్వంతి యాదవ్ ఒకటి నుండి పదవ తరగతి వరకు మాంటేస్సోరి స్కూల్లో పూర్తి చేశారు. ఇంటర్ శ్రీ చైతన్య కాలేజీ , డిగ్రీ శ్రీవాసవి మహిళా కళాశాల, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో న్యాయవిద్యను 2019-2022 లో పూర్తి చేశారు. న్యాయమూర్తి పోటీ పరీక్షలకు దిగ్విజయ్ కోచింగ్ సెంటర్లలో ఆన్లైన్‌లో శిక్షణ పొందారు. ఎపి హైకోర్టు జారీచేసిన జెసిజె 2023 నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేశారు. ఈనెల 25న వాటి ఫలితాలు వెలువడ్డాయి. అందులో బింగి జస్వంతి యాదవ్ విజయ కేతనం ఎగరవేసి ఔరా అనిపించుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగభూషణం నాయుడు, చక్రపాణిలతోపాటు సీనియర్ జూనియర్ న్యాయవాదులు న్యాయమూర్తిగా ఎంపికైన బింగి జస్వంతి యాదవ్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జస్వంతి యాదవ్ తండ్రి న్యాయవాది మురళి మోహన్ సంతోషంతో ఆనందభాష్పాలతో కర్నూలు న్యాయవాదుల సంఘం కార్యాలయంలో నేతి మిఠాయిలు పంచిపెట్టారు.



జనసేన, టిడిపి నాయకులతో మాట్లాడుతున్న టిజి.భరత్

వైసిపి హయాంలో ఒక్క కంపెనీ రాలేదు: టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క కంపెనీ కూడా రాలేదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి.భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని మౌర్య ఇన్‌లో 46, 47వ వార్డులకు చెందిన యువత టిజి.భరత్, జనసేన నేత అర్షద్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. టిజి.భరత్ మాట్లాడుతూ టిడిపి, జనసేన ప్రభుత్వంలోనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేశారన్నారు. అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో వచ్చిన ఒక్క కంపెనీ తప్ప.. అప్పటి నుండి ఇప్పటి వరకు ఏ ఒక్క కంపెనీ కూడా రాలేదన్నారు. తాను పెట్టిన జాబ్ మేళా ద్వారా 300 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. అధికారంలో ఉంటే వంద కంపెనీలతో జాబ్ మేళా పెట్టి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. శాశ్వతంగా పెద్ద పెద్ద కంపెనీలను ఇక్కడ ఏర్పాటుచేస్తానని యువతకు టి.జి భరత్ హామీ ఇచ్చారు. టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, దేవా, సురేంద్ర, రాజ్‌కుమార్, పరశురాం, కిరణ్ పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థిగా బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


ముఖ్యమంత్రితో బుట్టా రేణుక, ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరు అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా వైసిపి అధిష్టానం మాజీ ఎంపీ బుట్టా రేణుకను ఎంపిక చేసింది. నియోజకవర్గంలో అభ్యర్థి ఎంపికపై అనేక ఊహాగానాలు సాగాయి. గత 25 రోజుల క్రితం వైసిపి అధిష్టానం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని, మాజీ ఎంపీ బుట్టా రేణుకను, వీరశైవ లింగాయత్ ఛైర్మన్ వై.రుద్ర గౌడ్‌ను పిలిచి చర్చలు జరిపింది. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తన పేరు, తన కుమారుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేరు ప్రతిపాదించగా నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయించాలని అధిష్టానం చెప్పడంతో మాచాని కుటుంబానికి చెందిన మాచాని వెంకటేష్ పేరును ప్రతిపాదించారు. దీనిపై అధిష్ఠానం కూడా అనుకూలంగా స్పందించింది. స్థానికంగా వైసిపి కేడర్ అసంతృప్తి వ్యక్తం చేయడంతో అధిష్టానం పునరాలోచనలో పడింది. గురువారం ముఖ్యమంత్రి కార్యాలయానికి మాజీ ఎంపీ బుట్టా రేణుకను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని పిలిచి చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాజీ ఎంపీ బుట్టా రేణుక గెలుపు బాధ్యతను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డికి అప్పజెప్పినట్లు తెలిసింది. దీనికి చెన్నకేశవరెడ్డి కూడా పూర్తి స్థాయిలో హామీ ఇచ్చారు. బుట్టా రేణుక ఎంపిక కావడం వైసిపి వర్గాల్లో జోష్ నిండింది.

కమిషనర్ గంగిరెడ్డి అవినీతి తిమింగలం

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


సమావేశంలో మాట్లాడుతున్న బీవీ, పార్థసారథి

మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి అవినీతి తిమింగలమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి విమర్శించారు. శుక్రవారం తన నివాసంలో హిందూపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పెనుగొండ పార్థసారథి, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు జిల్లెల శ్రీరాములుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర అంటే ఊరంతా పండగ వాతావరణం ఉండేదని, ఈసారి జాతర కేవలం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి మాత్రమే పండగ అని పేర్కొన్నారు. జాతర వస్తున్న విషయం ముందే తెలిసినా పట్టణంలో హడావిడిగా నాణ్యత లేని రోడ్లు వేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. పట్టణంలోని పార్కు పక్కన గల ప్రభుత్వ స్థలంపై కన్ను వేసి కబ్జా చేసేందుకు సహకరించడానికి ఎన్ఒసి ఇస్తామని బేరం కుదుర్చుకున్న మాట వాస్తవం కాదా అని నిలదీశారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డిపై విజిలెన్స్ విచారణ చేసి అవినీతి చిట్టాను బయట పెట్టాలని కోరారు. ఈనెల 28న పత్తికొండలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'రా కదలి రా' కార్యక్రమం ఉందని, విజయవంతం చేయాలని బీవీ, పార్థసారథి కోరారు. నియోజకవర్గంతో పాటు జిల్లాలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని తెలిపారు.

దళితుల సత్తా చాటుతాం : రంగయ్య

- కోడి కత్తి శ్రీను కుటుంబానికి మద్దతుగా నిరవధిక నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


నిరాహార దీక్షలు చేస్తున్న మాల మహానాడు నాయకులు

దళితుల సత్తా చాటుతామని సమతా సైనిక్ దళ్ రాయలసీమ కన్వీనర్ సి.రంగయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సోమప్ప సర్కిల్ దగ్గర కోడి కత్తి శ్రీను కుటుంబానికి మద్దతుగా సమతా సైనిక్ దళ్ (మాల మహానాడు) ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సమతా సైనిక్ దళ్ రాయలసీమ కన్వీనర్ సి.రంగయ్య ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడారు. ఐదేళ్ల నుంచి జైలులో శిక్షను అనుభవిస్తున్న జనపల్లి శ్రీనును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి రెండు ముఖ్య కారణాలని, ఒకటి కోడికత్తి శ్రీను, రెండు బాబాయ్ హత్య అని తెలిపారు. నిజంగా కోడికత్తి శ్రీను హత్య చేసేవాడైతే గొంతులో లేదా ఛాతి మీద పొడిచేవాడని, భుజానికి ఎలా పొడుస్తాడని ప్రశ్నించారు. విజయవాడలో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో శ్రీను తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు నిరాహార దీక్ష చేస్తే వందలాది మంది పోలీసులను పెట్టి దీక్షను భగ్నం చేశారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ పరమేష్, సెక్రటరీ నరసప్ప, యువదళం జిల్లా అధ్యక్షులు నల్లన్న, సెక్రటరీ బలరాం, రాముడు, సీనియర్ నాయకులు రంగన్న, మాదన్న, రాజోలప్ప, యువనాయకులు లక్ష్మణ్, సూరి, వంశీ పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ
- అంగన్వాడీల విజయోత్సవ సభ

ప్రజాశక్తి - ఆదోని



విజయోత్సవ సభలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆ దిశగా అంగన్వాడీలు పోరాట పటిమ కలిగి ఉండాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ తెలిపారు. సమ్మె ద్వారా హక్కులు సాధించుకున్న నేపథ్యంలో అంగన్వాడీలు శుక్రవారం ఆదోనిలోని భవసాగర్ కల్యాణ మండపంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, పట్టణ కోశాధికారి బి.మహానంద రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పిఎస్.గోపాల్, తిప్పన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, వీరారెడ్డి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు వరలక్ష్మి, పద్మ హాజరై మాట్లాడారు. అంగన్వాడీల డిమాండ్ల సాధన కోసం 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. అనేక పోరాటాలు, ఆందోళనలు చేసి ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె చేశారన్నారు. సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదిరించి, పోరాడి విజయం సాధించిన అంగన్వాడీలకు విప్లవ అభివందనాలు తెలిపారు. ప్రభుత్వం నుంచి గతంలో లేనటువంటి డిమాండ్లను సాధించుకున్నట్లు చెప్పారు. జులై నుంచి వేతనాలు ఇస్తామని, సమ్మె కాలం జీతం సాధించుకోవడం, 58 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు రిటైర్మెంట్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తారని తెలిపారు. సూపర్‌వైజర్ల ప్రమోషన్ 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుకోవడం, ఆరోగ్య కారణాల వల్ల చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, మట్టి ఖర్చులకు రూ.20 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్కర్స్‌కు రూ.50 వేల నుంచి రూ.1.20 లక్షల వరకు, హెల్పర్స్‌కు రూ.20 వేల నుంచి రూ.60 వేలకు పెంచారన్నారు. బీమా సౌకర్యాలకు కమిటీ వేసి అమలు చేస్తామని, తదితర 11 డిమాండ్లు సాధించుకున్నామని తెలిపారు. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మేధావులు, సమ్మెలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో అంగన్వాడీలు మరింతగా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. అర్బన్ ప్రాజెక్టు నాయకులు సరోజ, లలిత, లక్ష్మీదేవి, రేణుక, రూరల్ ప్రాజెక్టు మీనా కుమారి, రిజ్వానా, సోమక్క, ఆంథోనమ్మ పాల్గొన్నారు.

'పది' ప్రతిభ కనబరిస్తే రూ.5 వేల నగదు'

ప్రజాశక్తి - కోసిగి


ట్యాబ్‌లు అందజేస్తున్న నజీర్

మండలంలోని సాతనూరు గ్రామంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిస్తే రూ.5 వేల చొప్పున నగదు అందజేస్తామని మదర్ థెరిస్సా యూత్ సభ్యులు నజీర్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మదర్ థెరిస్సా యూత్ సభ్యులు నజీర్ అహ్మద్ మాట్లాడుతూ హామీ ఇచ్చారు. పాఠశాలలో మొత్తం 85 మంది విద్యార్థులు ఉండగా, మంచి ప్రతిభ కనబరిచి 500కిపైగా మార్కులు సాధిస్తే యూత్ తరపున రూ.5 వేలు అందజేస్తామని తెలిపారు. కోసిగి మండలం వలసలకు మారుపేరని, తల్లిదండ్రులు పిల్లలను వలసలకు వెంట తీసుకెళ్లకూడదని, చదువుకునే పిల్లలకు గ్రామాల్లో ఉండి బాగా చదువుకోవాలని చెప్పారు. చదువుకున్న విద్యార్థులకు పేదరికం అడ్డు కాకూడదని తెలిపారు. బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో మదర్ థెరిస్సా యూత్ తరపున హామీ ఇచ్చామన్నారు.

పెండింగ్ ఉపాధి వేతనాలు చెల్లించాలి

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న - రోడ్డుపై రైతుల బైఠాయింపు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


రోడ్డుపై బైఠాయించిన ఉపాధి కూలీలు

పెండింగ్ లో ఉన్న 13 వారాల ఉపాధి హామీ వేతనాలు చెల్లించాలని, కరువు వల్ల రావాల్సిన వంద రోజులు అదనపు పని దినాలు ఇవ్వాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పాండవగల్ గ్రామ ఉపాధి కూలీలు గనేకల్లు బస్టాండ్ దగ్గర ఆదోని, మాధవరం రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. సిఐటియు మండల నాయకులు కె.పాండురంగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న మాట్లాడారు. గతేడాది నవంబర్ 12 నుంచి నేటి వరకు ఒక్క రూపాయి ఉపాధి హామీ వేతనం కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెల్లించలేదని తెలిపారు. ఈఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల నెలకొనడంతో ఇక్కడ చేయడానికి పనులు దొరకక నవంబర్ నుంచే తెలంగాణ, గుంటూరు బెంగళూరు వంటి ప్రాంతాలకు వేలాదిమంది కూలీలు వలస వెళ్లారని చెప్పారు. ఇక్కడే ఉండి పని చేసిన కూలీలకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మండలాన్ని కరువుగా ప్రకటించినప్పటికీ ఉపాధి కూలీలకు రావాల్సిన 50 రోజుల అదనపు పని దినాలు, నేటికీ మంజూరు కాలేదని తెలిపారు. దీనివల్ల చేయడానికి పనుల్లేక చాలామంది ఇళ్ల దగ్గరే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, లేకపోతే మండల కార్యాలయాల్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. రైతుసంఘం మండల నాయకులు యు.హనుమంత రెడ్డి, వ్యకాస నాయకులు ఆంజనేయ, హుస్సేని, లక్ష్మీనారాయణ, మునెమ్మ, ఉపాధి హామీ మేటీలు శివరాములు, ఆనంద్, పాల్గొన్నారు.

అలంకార ప్రాయంగా బీసీ కార్పొరేషన్లు

- బాబుతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి
- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి పాలనలో బీసీ కార్పొరేషన్లు అలంకార ప్రాయంగా మిగిలాయని టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. టిడిపి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించి, రాజకీయ చైతన్యం తెచ్చి ఉన్నత పదవుల బాధ్యతలను అప్పగించిందని చెప్పారు. బీసీలపై వైసిపి కపట ప్రేమను ప్రజలు గమనించారని తెలిపారు. శుక్రవారం టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేశ్ స్వామి అధ్యక్షతన ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన 'జయహో బీసీ'లో తిక్కారెడ్డి మాట్లాడారు. బాలనాగిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినా తీరని సమస్యలు ఉన్నాయన్నారు. తుంగభద్ర నది పక్కనే ఉన్నా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, భక్తులు మురుగు నీటిలోనే స్నానాలు చేస్తున్న దుస్థితి ఉందని విమర్శించారు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో తాగు, సాగునీరందిస్తానని హామీఇచ్చారు. ఈ నెల 28న 'రా.. కదలి రా'లో చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారని తెలిపారు. టిడిపి మండల నాయకులు పూజారి వ్యాసరాజాచార్, గోపాలకృష్ణాచార్, బూదూరు మల్లికార్జున రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు చావిడి వెంకటేష్, ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బి.లక్ష్మన్న, మీడియా ఇన్‌ఛార్జీ విజయరామిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ వట్టేప్ప గారి నరసింహులు, పవన్ కుమార్, ఈరన్న, అబ్దుల్, చిలుకలడోన హనుమంతు, షిండే హనుమంతు, కృష్ణ మోహన్ రెడ్డి, చిన్న సుంకప్ప, గణేకంటి రఘు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి యోబు పాల్గొన్నారు.

టిటిడి కార్యకర్త మృతికి తిక్కారెడ్డి సంతాపం

మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో టిడిపి కార్యకర్త జంగం మర్రిస్వామి గుండెపోటుతో మృతి చెందగా తిక్కారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామానికి చేరుకుని మర్రిస్వామి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మర్రిస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.


సభలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

బైపాస్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు పెట్టొద్దు

- 7 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తాం
- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణాభివృద్ధికి బైపాస్ రోడ్డు నిర్మాణం ఎంతో దోహదం చేస్తుందని, అభివృద్ధిని ఆకాంక్షించాలే తప్ప అడ్డంకులు సృష్టించరాదని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణ శివారులోని వైఎస్ఆర్ కాలనీ సమీపంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌తో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. జెసిబి ద్వారా మట్టి తవ్వి ఎమ్మెల్యే రోడ్డు పనులు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో బైపాస్ రోడ్డు మంజూరయిందని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి నాయకులు బైపాస్ రోడ్డును మరిచి స్వలాభం చూసుకున్నారని విమర్శించారు. పారిశ్రామికవేత్త విట్టా రమేష్ కోర్టుకు వెళ్లారని, ఆయనను సంప్రదించి కేసు వాపసు తీయించి సమస్యలు లేకుండా చూశామని తెలిపారు. బైపాస్ రోడ్డు ఆవశ్యకత గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి హైవే మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఆలూరు రోడ్డు మహాయోగి లక్ష్మమ్మ అవ్వ ఆర్చి నుంచి ఆస్పరి రోడ్డు భీమా ధాబా వరకు 7 కిలోమీటర్ల దూరం, 150 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. రైల్వే బ్రిడ్జి, బైపాస్ బాధితుల సహాయార్థం దాదాపు రూ.140 కోట్లు, రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి పనులు త్వరగా చేపట్టేందుకు ముందుకు రావడం శుభ పరిణామమని చెప్పారు. భీమా ధాబా నుంచి ఎమ్మిగనూరు బైపాస్ వరకు రూ.50 లక్షలు అదనంగా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. బైపాస్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించడం తగదన్నారు. ఎవరైతే నష్టపోతారో వారు కలెక్టర్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని, అవసరమైతే కోర్టును కూడా ఆశ్రయించాలని సూచించారు. బాధితులకు సంబంధించిన అమౌంట్ డిపాజిట్ ఉంటుందని, రిజిస్ట్రేషన్ వ్యాల్యూ రెండింతలు ఇచ్చేందుకు అధికారులు ఇప్పటికే తీర్మానం చేశారని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఆదోని మరింత విస్తరించి ట్రాఫిక్ సమస్య కూడా తీరుతుందన్నారు. తాను ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బైపాస్ నిర్మాణానికి కృషి చేశానని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకున్నారని చెప్పారు. నాయకులు చంద్రకాంత్ రెడ్డి, రామలింగేశ్వర యాదవ్, గోవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కామాక్షి తిమ్మప్ప, చిన్న ఈరన్న, వార్డు ఇన్‌ఛార్జీ గోవిందరాజులు, గణేష్, జనార్ధన్, మధుసూదన్ స్వామి, సిఐలు గోపి, తేజ, ఎఎస్ఐ నరసయ్య ఉన్నారు.


బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని



ఆదోనిలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

జిల్లావ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ జెండాకు వందనం చేసి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆదోని తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రజినీ కాంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ ఉప తహశీల్దార్ వలీ బాష, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య ఉన్నారు. అలాగే పట్టణంలోని టిడిపి కార్యాలయం ముందు టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పేదరికం నిర్మూలన కావాలంటే టిడిపికే సాధ్యమన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆవిష్కరించారు. అంతకుముందు ఎన్‌సిసి విద్యార్థులు కవాతు నిర్వహించి, గౌరవ వందనం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందించి పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని వారు కోరారు. అలాగే పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సమీపంలో ఉన్న కార్యాలయంలో టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి, మహనీయులకు పూలమాలతో నివాళులర్పించారు. పట్టణంలోని నేషనల్ స్కూల్‌లో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ వీరాంజినేయులు, నేషనల్ స్కూల్ పూర్వ విద్యార్థి, ప్రస్తుత కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ అంబటి విశ్వతేజ జాతీయ జెండాను ఎగుర వేశారు. నేషనల్ విద్యాసంస్థల అధినేత గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. పిల్లల నృత్యాలు అలరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యశ్రీ, డైరెక్టర్ ఎస్.విజయ్ కుమార్ ఉన్నారు. **ఆదోని (రూరల్)** పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, తిమ్మప్ప, జులేఖ, లక్ష్మీ ప్రసాద్, తాయన్న, నాగరాజ్, చిరంజీవి, ఏసోబు, ఎరికల రాముడు, సునీల్, ప్రసాద్ రావు, శాంతి, శోభ, లత పాల్గొన్నారు. పట్టణంలోని నారాయణ ఈ-టెక్నో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏజిఎం రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రాంతీయ అధికారి కొండలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాఫర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ-కిడ్స్ ఇన్‌ఛార్జీ జేబా, ఈ-ఛాంప్స్ ఇన్‌ఛార్జీ కృష్ణవేణి, హై స్కూల్స్ అకాడమిక్ డీన్ వీరేష్, ఎఒ రాజేంద్ర పాల్గొన్నారు. **మంత్రాలయంలో** ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ మణిమంజరి అధ్యక్షతన ఇన్‌ఛార్జీ ఎస్ఐ కిరణ్ బాబు, పోలీసు సిబ్బంది ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచి భీమయ్య, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి జి.వెంకటేష్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, నాయకులు శివకుమార్, బొంబాయి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. **చిప్పగిరి** మండల కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. బంబం స్వామి పాఠశాల బాలికల నృత్యాలు, పాటలు, భరతమాత, అంబేద్కర్ వేషధారణ ఆకట్టుకున్నాయి. ఎంపిపి దంపతులు బంబం స్వామి పాఠశాల విద్యార్థులకు కానుకగా రూ.5 వేలు అందజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మి నారాయణ, పోలీసు స్టేషనులో ఎస్ఐ రమేష్ బాబు, నేమకల్లు సచివాలయంలో సర్పంచి ప్రేమ్ కుమార్, ఇఒఆర్‌డి బాలన్న జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంఇఒలు సావిత్రమ్మ, బాల నాయుడు ఉన్నారు. **ఆలూరు** మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ ఆర్.రాఘవరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం భారత దేశ గీతాలాపనకు విద్యార్థులు నృత్యం చేసి అలరించారు. వీరేష్, బాలకృష్ణ, కల్పన, మంజుల పాల్గొన్నారు. **కోసిగి**లోని ఆర్లబండ సొసైటీ కార్యాలయంలో సిఇఒ రవికుమార్ ఆధ్వర్యంలో, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి అయ్యమ్మ ఆధ్వర్యంలో కోసిగి 1వ సచివాలయం, ఎంపిపి ఈరన్న అధ్యక్షతన ఎంపిడిఒ కార్యాలయంలో, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ అధ్యక్షతన, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జెండాను ఎగుర వేశారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి పాల్గొని, జెండాను ఎగురవేశారు. అనంతరం అతిథుల మధ్యన బహుమతుల ప్రదానం చేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. నాడిగేని వీరేష్, మహంతేష్ స్వామి, మాణిక్యరాజు, హోళగుంద కోసిగయ్య, బసిరెడ్డి, రాజేష్, బుళ్లి నరసింహులు, కాంట్రాక్టు నాగరాజు, గానుగ వీరస్వామి, చింతకుంట వెంకటేష్ పాల్గొన్నారు. **ఆస్పరి** పోలీసు స్టేషన్‌లో సిఐ హనుమంతప్ప, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కుమారస్వామి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎఒ రాధ, సొసైటీ కార్యాలయంలో ఛైర్మన్ గోవర్ధన్, సచివాలయంలో సర్పంచి మూలింటి రాధమ్మ, జడ్‌పిహెచ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి జెండాను ఎగుర వేశారు. ముఖ్యఅతిథిగా జడ్‌పిటిసి దొరబాబు, ఎంపిపి ఉమాదేవి, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, వైసిపి మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, సొసైటీ సిఇఒ అశోక్, విద్యా కమిటీ ఛైర్మన్ గోవర్ధన్, ఉప సర్పంచి వెంకటేశ్వరమ్మ హాజరయ్యారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు కేశవ రెడ్డి, తిమ్మప్ప, ప్రకాష్, రంగన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఎల్ఐసి కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ సుజిత్ కుమార్, టౌన్ బ్యాంకు కార్యాలయంలో బ్యాంకు ఛైర్మన్ యుకె.రాజశేఖర్ జెండాను ఎగుర వేశారు. దీక్ష, రావుస్ కళాశాలల్లో కళాశాలల సిఇఒ తిరుమల్ రెడ్డి, సిఒఒ సుజనా రెడ్డి జెండాను ఎగుర వేశారు. వైష్ణవి జూనియర్ డిగ్రీ కళాశాలలో కళాశాల ఛైర్మన్ జీడి లింగప్ప, అకాడమిక్ కరస్పాండెంట్ జి.విష్ణు ప్రభు, కరస్పాండెంట్ సత్య సిరి జెండాను ఎగుర వేశారు. వేణు విద్యాలయంలో పాఠశాల కరస్పాండెంట్ యుయు.నరేంద్రబాబు జెండాను ఎగుర వేశారు. సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాల చారి జెండాను ఎగుర వేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **నందవరం** ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ సుదర్శన్ రెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ తిమ్మయ్య, నందవరం మేజర్ పంచాయతీలో సర్పంచి సావిత్రి, నందవరం మండల టైలర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో టైలర్ వలీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎంఇఒ రఘునాథ్, ఎఒ స్రవంతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుచరిత, కెజిబివి ప్రిన్సిపల్ శైలజ, ఎపి ఎంఎస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివరాం, గౌరమ్మ, లలిత కుమారి, దేవకృపమ్మ, మల్లేశప్ప, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, దుబ్బన్న, ప్రమీలమ్మ, సలీమున్నీసా, రాముడు, శంకర్, నాగరాజు, ఉపాధ్యాయులు వీర నాగేంద్ర, బాబురాజు, తిమ్మప్ప, మధుకర్, దేవ సహాయం, దావీదు, సుబ్బారెడ్డి, విరుపాక్షి, ఉరుకుంద, మహేశ్వరి, అనిల్ కుమార్, ప్రసాద్, శైలజ, ఉరుకుంద, భక్తర్ బాబా, మౌలానా, నరసప్ప, చంద్రప్ప గౌడ్, భీమశేఖర్, అలీ అహ్మద్ పాల్గొన్నారు. **గోనెగండ్ల** ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఎంపిపి టి.నసురుద్దీన్, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్ జెండాను ఎగుర వేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వేణుగోపాల్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ తిమ్మారెడ్డి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జెండాను ఎగుర వేశారు. వైసిపి యూత్ నాయకులు బందే నవాజ్, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ బాబు భాస్కర్, సీనియర్ సహాయకులు రెహమాన్, ఎపిఒ మహ్మద్ బాష, ఈసీ ఉస్మాన్ పాల్గొన్నారు. **కౌతాళం** పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్బరాజు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, మదిన మసీదు వద్ద ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ప్రతిభ హైస్కూల్‌లో కరస్పాండెంట్ సయ్యద్ బాష, పంచాయతీలో ఆంజనేయులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపిలు బుజ్జి స్వామి, లిఖిత, కోఆప్షన్ సభ్యులు మాబు సాబ్, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచి పాల్ దినకరన్, ఎంఇఒ శోభారాణి పాల్గొన్నారు. అలాగే రౌడూరు గ్రామంలో దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపిపి లిఖిత, వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి, సోమిరెడ్డి, సర్పంచి సుశీలమ్మ, గంగన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా నవోదయ ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. జవహర్ నవోదయ ప్రిన్సిపల్ ఇ.పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ కె.చందిరన్, సీనియర్ ఉపాధ్యాయులు బసవరాజ్, వెంకటేష్ పాల్గొన్నారు.


మంత్రాలయంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


ఎమ్మిగనూరులో జెండాను ఎగుర వేస్తున్న సిఇఒ తిరుమల్ రెడ్డి


కౌతాళంలో...


చిప్పగిరిలో పాల్గొన్న ఎంపిపి హేమలత దంపతులు


ఆస్పరిలో..


ఆలూరులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రిన్సిపల్


గోనెగండ్లలో పాల్గొన్న ఎంపిపి, ఎంపిడిఒ


కోసిగిలో...





సమావేశంలో మాట్లాడుతున్న యేసురత్నం

జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములవుదాం



గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

- విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్



గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్



జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు



ప్రశంస పత్రం అందుకుంటున్న నంద్యాల ఆర్డిఓ శ్రీనివాస్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లాలో పీఎస్సి, కెవిఎస్సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పి రఘువీర్ రెడ్డితో కలిసి పెరేడ్ మైదానాన్ని పరిశీలించి సాయుధ దళాల వందనాన్ని స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. విద్యా, వైద్య రంగాల్లోను పెనుమార్పులు తెచ్చి, ప్రతి ఒక్కరికి ఈ సేవలు అందుబాటులో ఉండేలా చేస్తున్నామన్నారు. మన ఇంట్లో ఉన్న పిల్లలను, మన పాఠశాలలో ఉన్న పిల్లల్ని దేశభక్తులుగా మార్చగలిగితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ బాధ్యత ముఖ్యంగా తల్లిదండ్రులపై, ఉపాధ్యాయులపై వుందన్నారు. "దేశం నాకేం ఇచ్చింది... అని కాకుండా దేశం కోసం నేనేం చేస్తున్నాను" అని ఆలోచించాలని యువతకు కలెక్టర్ సందేశమిచ్చారు. అవుకు సొరంగము-2 లో ఫాల్టుజోన్ పనులు పూర్తి చేసి 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. రూ.1758 కోట్లతో గాలేరు నగరి సామర్ధ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుండి 35 వేల క్యూసెక్కుల వరకు పెంచేందుకు చేపడుతున్న పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ తరహా ఉచిత వైద్యం అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ ద్వారా గతంలో ఒక కుటుంబానికి ఉన్న 5 లక్షల రూపాయల పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. నంద్యాల పట్టణ ప్రజలను ఆహ్లాదపరచేందుకు చిన్న చెరువు వద్ద పార్కును అభివృద్ధి చేసామన్నారు. ప్యాపిలి మండలంలోని వాల్మీకి గుహలు, బేతంచెర్ల మండలంలోని బిల్ల సొరంగం గుహలను రూ.6 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని శాసనసభ్యులు సచివాలయాల వారీగా ఇంటింటికి వెళ్లి స్థానిక సమస్యల పై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం రూ.20 లక్షల నిధులను మంజూరు చేస్తున్నామ న్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1954 పనులు మంజూరు చేసి 31 కోట్ల 34 లక్షల రూపాయలతో 664 పనులు పూర్తి చేసామన్నారు.

ప్రతి శాఖకు ఉత్తమ అవార్డులు

జిల్లాలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా అధికారులతో పాటు వివిధ శాఖల్లో పలు క్యాడర్లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవల అవార్డు, ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. జిల్లా స్థాయి అధికారుల క్యాడర్లో 18 మందికి అందజేయగా, కింది స్థాయి క్యాడర్లో దాదాపు 419 మంది ఉద్యోగులకి ప్రశంస పత్రాలు, అవార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు.

కళ్ళకు కట్టేనట్లు ఏర్పాటుచేసిన శకటాలు..

ఏపి, డిఆర్డిఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్, హౌసింగ్, వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, పర్యాటక శాఖ, వైద్య ఆరోగ్యం, ఉద్యాన వనం, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్, అగ్నిమాపక తదితర శకటాలను ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, తోగూర్ ఆర్థర్, మార్క్ ఫెడ్ ఛైర్మన్ పిపి నాగిరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర హస్తకళ డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఎఎస్పీ వెంకట రాముడు, డిఆర్ఓ పుల్లయ్య పాల్గొన్నారు.

ఎస్పి కార్యాలయంలో... నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంచారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకటరాముడు , ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డీఎస్పీ రామాంజి నాయక్, నంద్యాల టౌన్ డీఎస్పీ మహేశ్వర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పాల్గొన్నారు.



ఉద్యాన శకటం



నృత్యం చేస్తున్న చిన్నారులు



ఆర్మీ దుస్తులతో చిన్నారులు

పోరాటాలతోనే విజయం

- అంగన్వాడీలకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి - ఆత్మకూరు

పోరాటాలతోనే విజయాలు సాధ్యం అని సిఐటియు జిల్లా అధ్యక్షుడు యేసు రత్నం అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం ప్రకటించిన ప్రజా సంఘాలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం జీతాలు పెంచడానికి అంగీకరించి అంగన్వాడీ సంఘాలతో ఒప్పందం చేయడం హర్షణీయం అన్నారు. అంగీకరించిన అంశాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎటువంటి కక్షసాధింపులకు పాల్పడకుండా ఉద్యోగుల హక్కులను గౌరవించాలని కోరుతున్నామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు జరపమని గత 42 రోజులుగా సమ్మె చేసిన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక విధాలుగా అంగన్వాడీలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారన్నారు. నిర్బంధాలను, రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులను సంఘం అండతో ఉమ్మడిగా ఉద్యోగులంతా ఒక్కటై ఎదిరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ప్రమీలమ్మ, వెంకటలక్ష్మి, సుధారాణి, ప్రియాంక, రవణమ్మ, ఖాదర్ బీ, చెన్నమ్మ, రమాదేవి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి** : స్థానిక కోగిలమ్మ దేవాలయ ఆవరణంలో అంగన్వాడీ సంఘం నాయకులు పద్మావతి నాగమణి సంజమ్మల ఆధ్వర్యంలో సిఐటియు యూనియన్ నాయకులకు గజ్జి నర్సింహులను శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరసన దీక్షల సమయంలో మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన గజ్జి నర్సింహం లను ఘనంగా సన్మానించామన్నారు. **గడివేముల** : తమ హక్కులను సాధించుకున్నామని అంగన్వాడీ వర్కర్లు కేక్ కట్ చేసుకుని సంబరాలు జరుపుకు న్నారు. యూనియన్ లీడర్ వసంతమ్మయను అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్ వసంతమ్మ మాట్లాడారు. **మహానంది:** తహసిల్దార్ కార్యాలయం వద్ద పోరాట విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. సిఐటియు యూనియన్ నాయకు రాలు నిర్మల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.



ఐక్యత ప్రకటిస్తున్న రైతు, కార్మిక కర్షక సంఘాల నాయకులు

'ఉపాధి' కూలీల రేట్లు పెంచాలి

- రైతు ,కార్మిక, కర్షక ఐక్యవేదిక

ప్రజాశక్తి - నంద్యాల

ఉపాధి హామీ పథకంలో కూలీల రేట్లు పెంచాలని రైతు సంఘం , ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలో రైతు సంఘం, సిఐటియు , వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి నుండి పద్మావతి నగర్ మీదుగా మున్సిపల్ ఆఫీస్ వరకు ట్రాక్టర్ అండ్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ ముందు జరిగిన సభ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి రమేష్ కుమార్, రాయలసీమ సాగునీటి సమితి కన్వీనర్ బొజ్జ దశరథరామి రెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం సుధాకర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, ప్రముఖ న్యాయవాది శంకరయ్య మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశంలోనే అభివృద్ధికి ముఖ్యపాత్ర వహిస్తున్నా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. స్వామినాథన్ సిఫారసు అమలు చేయకుండా, రైతులకు గిట్టుబాటు ధర , సబ్సిడీలు కల్పించకుండా పంట రుణాలు రద్దు చేయకుండా రైతుల ఆత్మహత్యల పెరుగుదలకు కారణమైందన్నారు. కార్మికులకు నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల కడుపు కొడుతుందన్నారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ తగ్గించి ఉపాధి కూలీలకు ఈ చట్టాన్ని దూరం చేసే ప్రయత్నం చేస్తుందని, దేశవ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా రుణాలు మాఫీ చేయకుండా వారి ఆత్మహత్యలకు కారణమవుతుందన్నారు. బడా కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రైతులు, కార్మికులు ,వ్యవసాయ కూలీలు అధికారంలోకి రానికుండా పడగొట్టాలని పిలుపునిచ్చారు. రాబోవు కాలంలో కార్మిక, కర్షకులు తరపున పెద్ద ఎత్తున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రామచంద్రుడు ,నరసింహ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్కు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డేవిడ్, బంగారం, రత్నమయ్య, నరసింహ నాయక్, స్వాములు, సిఐటియు జిల్లా నాయకులు గౌస్ ,లక్ష్మణ్, బాల వెంకట్, వెంకట లింగం, రైతు సంఘం నాయకులు ప్రసాదు, టి వెంకటేశ్వరరావు, సుబ్బరాయుడు, పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు టాక్టర్, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన 75 బీసీ సామాజిక కుటుంబాలు

టిడిపిలోకి 75 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

శ్రీశైలం నియోజకవర్గంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆత్మకూరు మున్సిపాలిటీ 10, 15 వార్డులకు చెందిన వైసిపి నాయకులు హరి గౌడ్, నాగేశ్వర గౌడ్, నరేంద్ర గౌడ్, హరి కుమార్ గౌడ్, మల్లికార్జున గౌడ్, జంబులయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్లతో పాటు మరో 75 కుటుంబాలు అధికార వైసిపిని వీడి శుక్రవారం శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, కంచర్ల గోవింద రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్లతో పాటు ముఖ్య నాయకులు, 10వ వార్డు అధ్యక్షుడు న్యామత్, 15వ వార్డు అధ్యక్షుడు సోము, కార్యకర్తలు, బుడ్డా అభిమానులు పాల్గొన్నారు.

వైసిపి విజయానికి పని చేద్దాం

- బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపుకు సమన్వయంతో పనిచేద్దామని రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకులకు సూచించారు. శుక్రవారం పాములపాడు మండల వైసీపీ మండల అధ్యక్షులు రామలింగేశ్వర్ రెడ్డి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో వాడాల గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు శీలా రెడ్డి, సర్పంచ్ ప్రతాపరెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, రాంబాబు, సర్వేశ్వర రెడ్డి, వేల్పుల చంద్రశేఖర్, మిట్ట కందాల సర్పంచ్ చింతల నారాయణ మరికొన్ని కుటుంబాలు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని కలిశారు. వాడాల శీలా రెడ్డి, సర్పంచి ప్రతాపరెడ్డి ఇదివరకు ఎమ్మెల్యే వర్గీలుగా ఉన్నారు పార్టీ వెంట నడుస్తామని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని నందికొట్కూరులో కలిశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ పార్టీ గెలుపుకు సమన్వయంతో కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. విద్యా సంస్థల్లో, ప్రయివేటు సంస్థల్లో రిపబ్లిక్ డే నిర్వహించి రాజ్యాంగ గురించి వక్తలు ప్రసంగాలు చేశారు.



మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్ తదితరులు



జాతీయ పథకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఆత్మకూర్ : జాతీయ జెండాను ఎగరవేస్తున్న చైర్మన్ డాక్టర్ ఆసియా

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల కలెక్టరేట్ : స్థానిక నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్ నందు కరస్పాండెంట్ హలీమా ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఎగరవేశారు. అనంతరం వక్తలు సందేశం ఇచ్చారు. **ప్యాపిలి :** మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో చంద్రశేఖర వర్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఫజల్ రెహమాన్, పోలీస్ సర్కిల్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజ్ కుమార్, పంచాయతీ కార్యాలయంలో జడ్పిటిసి శ్రీరామ్ రెడ్డి, పీహెచ్సీలో డాక్టర్ వాణిశ్రీ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమాలలో జెడ్పిటిసి శ్రీరాంరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఈ ఓ ఆర్ డి బాలకృష్ణ, ఈవో శివకుమార్ గౌడ్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిజాముద్దీన్, శ్రీనివాసులు,ఎస్ కె వలి తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, మండల ప్రజాప్రతి అధ్యక్షులు జే రెడ్డి చిన్న సంజీవరెడ్డి తదితరులు ఎగురవేశారు. సంత జుటూరు గ్రామంలో సచివాలయంలో పిఎస్ చౌడయ్య, ఈర్లపాడు జిల్లా పరిషత్ కార్యాలయంలో హెచ్ఎం మాధురి, మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు బాల ఉసేసి, జిసి పాలెంలో సర్పంచ్ కంచర్ల శోభారాణి, ఉపసర్పంచ్ చిన్న లింగారెడ్డి, బండి ఆత్మకూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎరుకల సంధ్య జెండాను ఆవిష్కరించారు. **నంద్యాల:** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెస్ నగర్లోని పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.వి. సుధాకర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవనాసి నాగ మహేష్,విశ్రాంత ఆర్మీ వైద్యాధికారి మేజర్ డాక్టర్ బచ్చు సంతోష్ కుమార్, భవిరిశెట్టి శ్రీకాంత్, మేడా చంద్రశేఖర్ ల సౌజన్యంతో 250 స్టీల్ ప్లేట్లు మధ్యాహ్న భోజన పథకం కోసం అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్య దర్శులు సుధాకర్ రెడ్డి సోమేశుల నాగరాజు, లయన్స్ జిల్లా చైర్మన్ రవి ప్రకాష్, మహేశ్వర్ రెడ్డి, ఎంపీ వి రమణయ్య, యూసుఫ్, డాక్టర్ సంతోష్ కుమార్, మేడ చంద్రశేఖర్, రవికాంత్, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **బాల అకాడమీ పాఠశాలలో** గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత దేశనాయకుల చిత్రపటాలకు పూలమాలలను వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. **దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ..** నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద సంఘం గౌరవ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం , కోఆర్డినేటర్ ఎం.పీ.వి.రమణయ్య, అధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి చలపతి, ఉపాధ్యక్షులు వెంకట్రావు , కార్యాలయ కార్యదర్శి ఆలా మధు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ చైర్మన్ ప్రశాంతి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. **వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ..** శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు షేక్ రహత్ అబ్దుల్, జబ్బర్ వ్యవసాయ మార్కెట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **శ్లోక (సిబిఎస్ఇ) పాఠశాల నందు** పాఠశాల చైర్మన్ సుధీర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. డాక్టర్ జై శ్రీనివాసరెడ్డి, కవిత, శ్రీదేవి రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కోర్టు ఆవరణం నందు** సీనియర్ సివిల్ జడ్జి ఇందిర ప్రియదర్శిని జెండాను ఎగరవేశారు. **బసిరెడ్డి డిగ్రీ కళాశాల కళాశాల నందు** కరెస్పాండెంట్ విజన్ సత్యనారాయణ జెండాను ఎగరవేశారు. డైరెక్టర్ సరళ దేవి, ప్రిన్సిపల్ జాంష బాబు, విద్యార్థులు పాల్గొన్నారు. **పాములపాడు:** మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో గోపీకృష్ణ, పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐ యేసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజినీ వర్జినయ సిబ్బంది పాల్గొన్నారు. **చాగలమర్రి :** మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో మొహమ్మద్ దౌలా, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి ఇమ్రాన్, పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ షాజహాన్, గ్రామ పంచా యతీలో ఈవో నాగమణి, పశు సంవర్తక శాఖ కార్యాలయంలో ఏడీఏ వరప్రసాద్, బర్డ్స్ ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ పాల్ రాజారావు, అజియం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ ఎమ్మెస్ శంకర్ బాషా, ఆయా పాఠశాలల్లో కరస్పాండెంట్లు హెచ్ఎంలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బర్డ్స్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేసిన పిరమిడ్ ఆకారం అందరిని ఆకట్టుకుంది. **గడివేముల** మండలంలో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీటీసీ ఆర్ బి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీడీవో శివమల్లేశ్వరప్పలు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసులు పోలీస్ స్టేషన్లో జండాలను ఎగరవేశారు. గడివేముల్లోనే రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ రామేశ్వరరావు జెండా ఎగరవేశారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మైదానంలో, మున్సిపల్ కార్యాలయంలో, మాజీ సైనికుల కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అలాగే మాజీ సైనికలు సంక్షేమ భవన్లో ఎమ్మెల్యే జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మాజీ సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ పట్టణంలో** గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను చైర్మన్ డాక్టర్ ఆసియా, కమిషనర్ శ్రీనివాసరావు జెండా ఎగురవేయగా, కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రషీద్. పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో మోహన్ కుమార్. మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద చైర్మన్ బాలస్వామి కార్యదర్శి సుబ్బారెడ్డి, టిడిపి కార్యాలయం వద్ద సీనియర్ న్యాయవాది గోవిందరెడ్డి, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డిలు, గంజి నారాయణ హైస్కూల్ నందు కరస్పాండెంట్ గంజి రాజశేఖర్, నలంద హైస్కూల్ వద్ద ఎంవి చలపతి, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద డిఈ శ్రీనివాసరావు, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏడి ఆంజనేయులు, ఏవో విష్ణువర్ధన్ రెడ్డి, సింగల్ విండోస్ సొసైటీ వద్ద చైర్మన్ సురేష్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు. **సంజామల మండలంలో** తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగ కుమార్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ నాగరాజు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేశారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల నగర పంచాయతీ నందు కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సిఐ ప్రియతమ్ రెడ్డి, ఎండిఓ ఆఫీసు నందు ఎంపీపీ నాగభూషణం రెడ్డి, తాసిల్దార్ ఆఫీస్ నందు నరేంద్ర నాథ్ రెడ్డి, శేషారెడ్డి పాలిటెక్నిక్ మరియు హై స్కూల్ నందు ప్రిన్సిపల్ రాజేష్, ప్రజా పరిషత్ హై స్కూల్, హనుమాన్ నగర్ హై స్కూల్, గోరుమానుకొండ మోడల్ స్కూల్ నందు, ఎం పెండేకల్లు ముద్దవరం, కొలుములపల్లి , హెచ్ కొట్టాల ఆర్ఎస్ రంగాపురం అంబాపురం , గోరుమానుకొండ, తదితర గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాల ఆవరణములలో పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. **నందికొట్కూర్ :** పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ 1వ సచివాలయంలో కౌన్సిలర్ చిన్న రాజు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** మండలంలోని ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్లో ఎస్సై జయ శేఖర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భారతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎం ఆర్ సి భవనంలో ఎంఈఓ సుభాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ మోహన్ సచివాలయ పరిధిలోని **మిగతా 6వ పేజీలో...**



జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పి చేతుల మీదుగా అవార్డులను తీసుకుంటున్న ఎంపీడీవో మేరీ, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్


ప్రశంసా పత్రాలను అందుకుంటున్న ఈఈ సురేష్ బాబు


వెలుగోడు: అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ సురేష్


అవార్డు అందుకుంటున్న సమాచార శాఖ టైపిస్టు పి. సందీప్ కుమార్

ఉత్తమ సేవలకు ప్రసంశా పత్రాలు

అవుకు పట్టణంలోని ఎస్సార్ బీసీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, ఏఈఈ సుధాకర్‌లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార పత్రాలను అందుకున్నారు. ఒకే డివిజన్లోని ఇద్దరి అధికారులకు ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు రావటంతో ఎస్సార్ బీసీ అధికారులు డి ఈ బాబ్జి, సూపరింటెంట్ ఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్లు రహీం,బజార్ అప్ప, రాంబాబు, రామాంజనేయులు, గుంపుల వెంకటేశ్వర్లు, నగేష్, శ్రీరాములు, అలాగే ఏటీవోలు చంద్రశేఖర్, హరిబాబు , జూనియర్ అసిస్టెంట్లు పరశురాం, అధికారులకు శుభాకాంక్షలు అందించారు. **వెలుగోడు :** బెస్ట్ క్రైం అండ్ ఎన్ఫోర్స్ మెంట్ వర్క్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి అవార్డును నంద్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వెలుగోడు కానిస్టేబుల్ సురేష్ అవార్డు అందుకున్నారు. ఎస్సై వెంకటప్రసాద్, పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు. **కొత్తపల్లి :** కొత్తపల్లి తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో మేరీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ రైతులకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందించినందుకుగాను, ఎంపీడీవో మేరీ మండల ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలందించిన్నందుకు గాను వారికి ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. తహశీల్దార్, ఎంపిడిఒలకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు. **బనగానపల్లె :** బనగానపల్లె ఎంపీడీవో శివరామయ్య జిల్లా కలెక్టర్ మనజీర్ జీలానీ సామున్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎంపీడీవో గా పని చేస్తున్న శివరామయ్య గతంలో వీడీవోగా రెండు సార్లు, పంచాయతీ అధికారిగా ఒకసారి, ఈవో ఆర్డీగా రెండు సార్లు ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సంవత్సరం ఎంపీడీవో శివరామయ్య వరుసగా మూడవమారు ఉత్తమ సేవా అవార్డ్ అందుకున్నారు. ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్న శివరామయ్యను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల ఉన్నతాది . కారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. శివరామయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇచ్చిన తోడ్పాటు, సిబ్బంది సహాయ సహకారాల వల్లే అవార్డు వచ్చిందని తెలిపారు. **పాములపాడు :** విధుల పట్ల అంకితభావంతో ఉత్తమ సేవలందించిన పాములపాడు ఎస్సై జి అశోక్ జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామన్, ఎస్పీ రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఎస్సై జి అశోక్ ఉత్తమ అవార్డు రావడం పట్ల పాములపాడు మండల ఎంపీడీవో గోపికృష్ణ వివిధ శాఖల అధికారులు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పాములపాడు స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కాజాకు ఉత్తమ సేవలు చేసినందుకు పోలీస్ శాఖ తరపు నుండి ఉత్తమ అవార్డు అందుకున్నారు. **పగిడ్యాల** పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు ఉత్తమ సేవా పురస్కారంను కలెక్టర్ చేతుల మీదగా అందుకున్నారు. ఏఈ వెంకటేశ్వర్లును ఎంపీడీవో వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది, ఎంఈఓ సుభాన్ పంచాయతీ కార్యదర్శులు అభినందించారు. **రుద్రవరం :** మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అమరనాథరెడ్డి ఉత్తమ వైద్యాధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పలువురు గ్రామస్తులు. వైద్య సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. **ఆళ్లగడ్డ:** జిల్లా కలెక్టర్, ఎస్పీ రఘువీర్ రెడ్డి చేతులమీదుగా ఆళ్లగడ్డకు చెందిన పలువురు అధికారులు ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఏఈ సురేంద్రారెడ్డి, మున్సిపల్ సచివాలయ శానిటేషన్ అధికారి బాలస్వామి, వైపిపిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంగన్నలు ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు.


పురస్కారం అందుకుంటున్న ఏఈ వెంకటేశ్వర్లు పగిడ్యాల


అవార్డు అందుకుంటున్న పాములపాటి ఎస్సై జి అశోక్


ఆళ్లగడ్డ: అవార్డు తీసుకుంటున్న కమిషనర్ రమేష్ బాబు


అవార్డును అందుకుంటున్న ఎంపీడీవో శివరామయ్య


రుద్రవరం : ప్రశంసా పత్రం అందుకుంటున్న డాక్టర్ అమర్నాథరెడ్డి


ప్రశంస పత్రం అందుకుంటున్న డి ఆర్ డి ఎ పి డి శ్రీధర్ రెడ్డి

టిడిపి పాలనలోనే బీసీలకు ప్రాధాన్యత : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి పాలనలోనే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఉంటుందని బీసీలను అన్ని విధాల అనగదొక్కిన రాక్షసుడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో జయహో బిసి కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపల బాలనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి పాలనలోనే బీసీలకు రాజకీయ గుర్తింపు అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీల కోసమని 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు పదవులను ఇచ్చారే తప్ప 26 కార్పొరేషన్లకు ఒక్క పైసా నిధులు కూడా కేటాయించలేదని విమర్శించారు. రాజకీయ యుద్ధం ప్రారంభమైందని కార్యకర్తలు సైనికుల పంచాయతీ తెలుగుదేశం పార్టీని అధికారంలోనికి తెచ్చుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, టీడీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజు పాలెం భూషన్న, వాల్మీకి సాధికార సమితి జిల్లా కన్వీనర్ రామకష్ణ, గోవిందరాజులు నాయుడు, ఉప్పర సంఘం సాధికార సమితి జిల్లా కన్వీనర్ ఉప్పర సురేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, టిడిపి బీసీ నాయకులు చల్లా మద్దిలేటి, పలుకూరు శంకర్, కుమ్మరి రామకృష్ణ, నందవరం వెంగన్న, తపాల పెద్ద దస్తగిరి, కటికవానికుంట బాలరాజు యాదవ్, జిల్లెల్ల ఆంజనేయులు యాదవ్ ,యనకండ్ల మంటి వీరయ్య యాదవ్ రామతీర్థం మద్దిలేటి ,చెరువుపల్లె మద్దిలేటి, జనసేన నాయకులు భాస్కర్, బీసీలు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ, బీసీ సంఘాల నాయకులు

భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : వచ్చే సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ బదిలీల ప్రక్రియను ప్రారంభించింది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 92 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏ బదిలీల్లో నంద్యాల మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న వెంకట దాస్ ను గుంటూరు జిల్లా మాచర్ల మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.



ఉద్యోగి కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - బేతంచెర్ల

నగర పంచాయతీలో వాటర్ వర్క్స్ విభాగంలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తన్న బేతంచెర్ల దుర్గా పేట కాలనీకి చెందిన రహిమాన్ పురం దేవదానం కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. దేవదానం అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు మృతుడి భార్య సంతోషమ్మకు రెండు లక్షల ఎక్స్గ్రేషియా చెక్కును నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో చైర్మన్ చలం రెడ్డి చేతుల మీదుగా నగర పంచాయతీ కార్యాలయము నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కోట్ల మధు, రామాంజనేయులు, నాగ వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు వై ఎల్లయ్య, సిబ్బంది సుజాత శ్రీదేవి మధు తదితరులు పాల్గొన్నారు.

'లక్ష్యం దిశగా అడుగులు వేయాలి'

ప్రజాశక్తి - పాణ్యం

విద్యార్థి దశలో నుండే జీవితంలో ఉన్నత లక్ష్యంను ఏర్పరచుకొని ఆ దిశగా అడుగులు వేయాలని విజయానికేతన్ పాఠశాల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల వీడుక్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు,తల్లితండ్రులకు పేరు తీసుకొని రావాలని కోరారు. అకాడమిక్ ఇంఛార్జి మురారి మాట్లాడుతూ విద్యలో విలువల కోసం పాటుపడాలని అన్నారు. కో ఆర్డినేటర్ బ్రహ్మం మాట్లాడుతూ నిరంతరం కష్టపడితే మెరుగైన ఫలితాలు వస్తాయని విద్యార్థులకు సలహాలు , సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయ్ కుమార్ రెడ్డి

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

5వ పేజీ తరువాయి..

ఆయా శాఖ అధికారులు జాతీయ జెండాను ఎగిరేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. **నంద్యాల రూరల్ :** ఉర్దూ పాఠశాలలో గణతంత్ర దినోత్సవవేడుకలు నిర్వహించారు. మండలంలోని అయ్యాలురు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికున్నత ఉర్దూ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎండి.నజీర్ చేతుల మీదుగా జాతీయ జండా ఆవిష్కరించారు. పేరేంట్స్ కమిటీ చైర్మన్ ఖాజాబీ, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. మునిసిప్ మెజిస్ట్రేట్ కోర్టులో జడ్జి కిషోర్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మానసవీణ, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, సర్కిల్ కార్యాలయంలో సిఐ తిమ్మారెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై రామిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఈ నాగ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డి ఈ ఉమాకాంతరెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ స్వరూప, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత దేవి, ఎస్వీ చైతన్య ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ రమణారెడ్డిలు జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోడలు కాటసాని మేధా శ్రీరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. **కొలిమిగుండ్ల :** చింతలయపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి గురివిరెడ్డి గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులకు బహుశాలు ప్రధానం చేశారు. **బనగానపల్లె రూరల్ :** పలుకూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి త్రివర్ణ పథకాన్ని ఎగరేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పచ్ కోనేటి సుమలత, ఉపసర్పంచ్ శివకృష్ణ, ఎంపీటీసీ, స్కూల్ హెడ్ మాస్టర్ గౌరీ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు జగదీష్ రెడ్డి, బాలు, వెంకటరమణ, దయాకర్, మహేంద్ర, శ్రీకాంత్ పాల్గొన్నారు. **రుద్రవరం :** మండలంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మబ్బు బాలస్వామి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై నిరంజన్ రెడ్డి, అటవీ శాఖ కార్యాలయం వద్ద రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు, పశుసంవర్ధక శాఖ పశువైద్యశాల వద్ద ఏడిఏ గిడ్డయ్య, యువసేన శాఖ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ, ఎంఈఓ కార్యాలయం వద్ద ఉపాధి కార్యాలయం వద్ద వెలుగు కార్యాలయం వద్ద విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద అధికారులు సిబ్బంది, రుద్రవరంలోని కస్తూర్బా పాఠశాల ఆదర్శ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలల నందు ఉపాధ్యాయులు, రుద్రవరంలోని గ్రామపంచాయతీ తోపాటు మండలంలోని గ్రామ సచివాలయాలు ఆయా గ్రామ పంచాయతీల నందు సర్పంచులు కార్యదర్శులు, రుద్రవరం ఆలమూరు నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వైద్యాధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర వేడుకలను నిర్వహించారు. **మహానంది :** తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జనార్దన్ శెట్టి,సిబ్బంది పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. మహానంది దేవస్థానంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ట్రస్టు బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, మహానంది పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో శివ నాగజ్యోతి, మండల విద్యుత్ శాఖ కేంద్రంలో ఏఈ ప్రభాకర్ రెడ్డి, గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1 వద్ద, సచివాలయం 2 వద్ద, త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి జాతీయ వందనం చేశారు. **బేతంచెర్ల :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు బెస్ట్ సఫాయివాలా అవార్డు మెమొంటోలను నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో అవార్డు కౌన్సిలర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. బెస్ట్ సఫాయివాలా అవార్డులను నాగమద్దమ్మా, బల్వాల్ పల్లె బి నాగరాజు, బుగ్గానీపల్లి బాలతిమ్మయాలకు అందజేశారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ పట్టణంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆళ్లగడ్డ కోర్టు ఆవరణంలో జూనియర్ సివిల్ జడ్జి ఎం. ఈశ్వర్ వెంకట ప్రసాద్ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్రీనాథ్ రెడ్డి, శివరామిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సరిత, రమాదేవి, షాహినా బేగం తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాయి కృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రమేష్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో ధోని ఆల్ ఫ్రెడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఏపీ మోడల్ స్కూల్‌లో పిన్సిపల్ సంజీవరెడ్డి, రాంకో సిమెంట్ పరిశ్రమ నందు వైస్ ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజ జెండాను ఎగురవేశారు. **శ్రీశైలం :** గణతంత్ర దినోత్సవం వేడుకలను శ్రీశైలంలో ఘనంగా నిర్వహించారు. పరిపాలన భవనం ప్రాంగణంలో దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి పెద్దిరాజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధంగా పోలీస్ స్టేషన్, ఏపి టూరిజం భవనం, పొదుపు భవనం, ఎస్‌సీ హాస్టల్, ఎస్‌టీ హాస్టల్, ఆర్‌టిసి బస్టాండ్, ఏపి సిడిసిఎల్ కార్యాలయం, జెడ్‌పి స్కులు, ఎంపిపి స్కూలలో ఆయా శాఖల అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **అవుకు :** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణలో జాతీయ జెండా ఎందనాన్న సర్వహించారు. పట్టణంలోతహశీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచి, పంచాయతీ సెక్రటరీలు, అన్ని పాఠశాలల ఆవరణలో ఆయా హెచ్ఎంలు జెండాను ఎగరవేశారు.

డోన్ : డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ మనమంతా భారతదేశ రాజ్యాంగాన్ని గౌరవించి, మన విధులు మనం సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, లక్ష్మయ్య, వెంకట లక్ష్మీ, రవిశేఖర్, బాబు, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, మహేష్ పాల్గొన్నారు.


గడివేముల : జెండా ఎగరవేస్తున్న రాజరాజేశ్వరి కరస్పాండడు రామేశ్వరరావు


రుద్రవరంలో..


బండి ఆత్మకూరులో..


శ్లోక పాఠశాలలో జెండా ఎగరవేస్తున్న శ్రీధర్ రెడ్డి


నంద్యాల రూరల్ : బహుమతులు ఇస్తున్న దృశ్యం


ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్లో


అవుకు : జెండా వందనాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



మహానంది : జెండా వందనాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం


దోన్ జిల్లా పరిషత్ హైస్కూలులో మాట్లాడుతున్న సుబ్బారెడ్డి.



కొలిమిగుండ్లలో


శ్రీశైలం : మాట్లాడుతున్న ఇఒ పెద్దిరాజు


ఎంపీడీవో కార్యాలయం జండా ఆవిష్కరించిన ఎంపీడీవో గోపికృష్ణ


బేతంచెర్లలో..


బాల అకాడమీ రవీంద్ర విద్యా సంస్థల యందు



నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ..


జండా ఎగరవేస్తున్న మున్సిపల్ చైర్మన్


నందికొట్కూరు టౌన్ : కోర్టు ఆవరణంలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



ప్యాపిలి : జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపి డి ఓ ఫజల్ రహిమాన్